"అగును."

'వెళ్ళునప్పు డేమేని జెప్పియుండెనా?'

'చీకటి పడకుండగనే వత్తుననియెను.'

'ఎచ్చటికేగెదనని జెప్పియుండెను?'

'పైవీధి నెవ్వరో స్నేహితురాలు గలదట. ఆమెను జూచివత్తునని చెప్పియుండెను—'

ఆతఁడు హతాశుఁడయ్యెను. చేయవలసిన దేమున్నది. అత డెన్నాళ్లైనను సందర్శించి యానందపయోధివీచికల నూయల లూగుటకై సంకల్పించుకొని యెదురుచూచుచుండెనో యాల తాంగి యింటలేకయ్యెను. ఆమె వచ్చునని నిరీక్షించుటయా! వెనుకకు మరలిపోవుట యుచితముగా యని తలపోయుచు నాతడొకింతసేపటనే నిలచెను. ఇంతలో నాయనమ్మ "ఇకనో యిప్పుడో వచ్చును గాని యూరక డకాపురముండునా? కూరుచుండు"డనియెను. ఆతఁడును తన మదిలో నేమాలోచించెనో లేక యాయనమ్మ జెప్పినట్లు జేయ నెంచెనోగాని మాటలాడకుండ శయనాగారములోని కరిగి యున్నగున్న దీపము నొకింత పెద్దదిగావించి శయనతలమున గూర్చుండెను. ముదుసలియు దన కుమార్తె రాకకై నిరీక్షించుచు వీధి వాటమును మూయక యే చావడిలో గూర్చుండియుండెను.

ఆతండు శయనతలమున శయనించి తలగడలనటునిటు సవరించి పరుండబోయెను. ఇంతలో నొక కాగితపుమడత

"విశేషము లేమి"

"ఇదే నేనుజెప్పుచెట గురుతు. వీరినోటనేవినిన కార్య సాధనమునకెక్కుడుగా దోడ్పడును ఆనందకుమార్ గారూ! ఇంక నుపక్రమింపుడు" అని కేశవలాలునెను

అచ్చటకూరుచున్న వారిలో నొకరిట్లు చెప్పసాగిరి.

ఈశ్వరీభూషణుడును నేనును రాత్రి నాటకమునకుబోయి తిమి. తిరిగి వచ్చుటకు బస్సుదొరుకకపోవుటచే క్రిడపూరు లోనే యొకమిత్రునింట శయనించితిమి ఉదయము మెనిమిదిగం టలకే మేమిరువురమును నొకపనికిబోవలసియుండ వలయుటచే నాలుగుగంటలకే లేచి మాగృహమున కరుదెంచితిమి. అప్పటి కిదుగ టొకన్నరయగును. వీధితలుపును దోసితిని. తలుపు తెరువబడియెను లోనికేగితిమి. చావడిలోనికేగి రాజనకుని శయనాగారము తలుపు దెరచియుండుటచే జనకుడప్పుడే లేచియుండునని తలచితిని. కాని, కొంచెము ముందుకేగి కిటికీలో నుండి మరలచూడగా జనకుడీడకును లేనట్లు దోచినది. వారిని మేల్కొలుప వలయునని గదిలోనికేగితిని. ఇంక చెప్ప వలసినదేమున్నది వారిగుండెలలోనొకబాకు మొదలంట గుచ్చ బడియుండెను. కొలదిగా రక్తము వెలికిచిమ్మియుండెను. అత్య ధికముగాభయపడి యొక్కకేక వైచితిని నామిత్రుడు లోని కరుదెంచెను. అతడు నన్నోదార్చి యీసంగతి తక్షణమే పోలీసులకు దెలుపవలసినదని చెప్పుటచే నింకలోనికేగ ననేగకసమీా

యుండెను. గిరిధరుఁడా గదిలోనున్న పరికరములన్నిటిని పరిశీలించి "అయ్యా! మీయానందకుమారుఁడు చిత్రవ్రాతయు నభ్యాసము గలవాఁడుగదా ?" యని ప్రశ్నించెను. ఆనందకుమారుఁ 'డగు'నని జవాబొసంగెను. గిరిధరుఁడు 'చిత్రాదీసి నిలువ దేల్చి సొమ్ముతో సరిజూడుడు మీరు కొంతదిగ ద్రవ్యమును రహస్యముగా ఖర్చుపరచినట్లున్న' దనియెను. ఆనందకుమారుఁ డాశ్చర్యమునొంది, చిత్రాపుస్తకమును దిసుగ ద్రైచెను. నిలువకును చిత్రాకును భేదముండెను. సుమారు మూడువందల రూప్యములవఱకును నిలువయుండవలసియుండెను. పెట్టెలో నేబది రూప్యములుమాత్రమే యుండెను. గిరిధరున కాసంగతి నెఱింగించెను. అనంతరమాతఁ డానందకుమారున కిట్లనియెను. "ఇదిగో యీగవాక్షమార్గమున హంతకుఁడు లోనికరుదెంచెను. ఆవాకిటిచెట్టుశాఖ నాధారముగా గొన్న యెడల సునాయాసముగా లోపలికిరావీలుండును తదుపరి హంతకుఁ డేలకో తానరుదెంచిన మార్గమునగాక వీధిద్రోవనే పోయి యుండెను." అనిపల్కి వెండియు నిట్లనియెను. 'చిత్రా నిలువకును, యున్న సొమ్మునకును భేదముండి యున్నది. ఆకారణమున నాయనుమానము బలపడుచున్నది. నిన్నటిదినమున నీతఁడా మూడువందల రూప్యములను వ్యర్థముగా వ్యయమొనరించి యుండెను. అయ్యవి యెట్లు వ్యయపరచి యుండెనో తెలిసినయెడల కేసు సులభసాధ్యమగును."

కృతకృత్యుఁడు కాజాలఁడని తలంచుచుండెను. గిరిధరుఁడన్ననో యత్నమున సాధింపరాని కార్యములుండవను విశ్వాసముతో దీక్షతో పనిచేయుచుండెను

♦ ♦ ♦ ♦ ♦

కలకత్తానగరమున వేశ్యలకు తావలమై పెక్కురు విటశేఖరుల నాకర్షణచేయు భాగములు పెక్కులున్నవని చదువరులకు విదితమే. అందునను ఒక్కొక్క వారకాంతగృహమున నెందరెందరో యువతీమణులు నివసించుచు తమ్మాదరించినవారికి విటుల నాకర్షించుటలో తోడ్పడుచుందురు. అట్టియెడ గిరిధరుడు యేభాగమున నేయువతీమణి యానందకుమారునిజనకుని తనవంక నాకర్షించుకొనెనో కనిపెట్టవీలగునా యని చదువరులు సందేహింతురేమో వలదు. వలదట్టి సందియము. గిరిధరుఁడు కలకత్తానగరమునఁ బుట్టిపెరిగినవాఁడగుటచే నాపట్టణమును సంపూర్ణముగా నెఱింగియుండెను. మరియు నాతఁ డుద్యోగరీత్యా యాపట్టణమునందలి యేభాగమునందలి జనులు నేరములొనర్చుటయందు ప్రవీణులో తెలిసికొనియుండెను. మరియు నానందకుమారుఁడు తన జనకుఁడు తరచుగా లోయర్ చిట్పూరురోడ్డుననే పోవుచుండునని వినియుండుటచే మారువేషమున నావీథియందే ద్రిమ్మరుచు పెక్కురగు గణికాంగనల గుణప్రవర్తనములను పరిశీలించుచుండెను.

రును పత్తేదారును యుండుటను జూచి రక్షకభటు లాకారు నకు మార్గమున నెట్టి యాటంకమును గలుగనీయరైరి.

*  *  *  *  *

గిరిధరుఁ డొకచో కారునాపెను. అందుండి యెల్లరును దిగిరి. గిరిధరుఁడు రక్షకభటుల కొక యింటిని జూపి "యీ యింటినుండి యెవ్వరును యావలికేగకుండ జూచుచుండుడు. మేమిరువురమును తలుపులను దెరపించుకొని లోనికేగుదుము." అని పల్కి కేశవలాలును తనవెంట రావలసిన దని జెప్పెను. వారిరువురు నాగృహమును సమీపించు నంతలో నొక మోటారు సైకిలు మీద కేగుచుగావచ్చి యాగృహము చెంత నాగెను. ఆ సైకిలునుండి దిగిన యాతఁ డొక డాక్టరు. అతఁడు గిరిధరుని గాంచి పలుకరించెను. గిరిధరు డాతని సమీపించి "ఏస్థల వచ్చితి"వని ప్రశ్నించెను. అంతనాతఁడు "యీ యింటినుండి తక్షణమే రావలసిన దని ఫోను ద్వారా జెప్పిరి. అందులకే వచ్చియుంటి" నని ప్రత్యుత్తరమిచ్చెను. గిరిధరుండంతట నూరకొనక 'నీతో కొంచెము మాటలాడవలసి యున్నది. లోనికేగి రక్షణమే మిచ్చుటనే యుండు" మని బల్కెను. డాక్టరుబాబుమందిరపు గుమ్మములనెక్కి తలుపు తట్టెను. తలుపు తెరువబడియెను. డాక్టరు లోనికేగెను గిరిధరుఁడును కేశవలాలును యాతని వెనువెంటనే లోనికేగిరి.

'నన్నేల రావలసిన దని నకు మాకము పంపిరి?'

నెమ్మదిగనే మాటలాడెనుగాని నేను బరువగిలో నొకరామెను విడువవలసియున్నదని పల్కినంతోడనే యాతడు హెచ్చుగ కేకలు వేయసాగెను. తరువాత యాతడామెను విరాన వనియుంచ, నివిక నామెకొరకు రావలసినదియును నిష్కర్షగా జెప్పివైచెను. అందువిషయమై తగవులాట ప్రారంభించినది. అది యీవిధముగా ముగిసినది'

'నీవిచ్చట కేలవచ్చితివి?''

'ఇంక నాతనివలన నాకెట్టిభయమును లేకుండ జేసికొనుటకు'

''నీకీగుర్తు యెట్లుగల్గెను?''

'నేను పట్టజాలని కోపమున బాకుతీసి పొడువబోయితిని. అంతలో నాతడు చేతుపాకితో నన్నుగాల్చెను. ఆదెబ్బ తప్పిపోయినదని గుర్తించినతోడనే బాకుతో గూడ నాతని పైబడి పొడిచివేసితిని. బాకసరిగా గుండెలో దగులుటచే నాతడు వెంటనే మరణించెను. గుండు నాహృదయమునకేవల నే దేహమును జొచ్చినదిగాని లోపలిభాగమును దొలిచివైచినది. అందువలన నింతదనుక జీవింపగల్గితిని—'

ఇంతలో నాతనికాయాసమువచ్చెను. రక్తమీవలకే యెక్కుడుగా పోయియుండుటచేత డాక్టరుబాబు పరీక్షలు వ్యర్థమయ్యెను. గిరిధరు డయ్యో యాకాంతామ

అను దెలియరాదయ్యెను. ఆమెనామమునుగాని నివాసమును గాని వచింపకమున్నె యామెయు పరలోకగతురాలయ్యెను. కావున నీయానందకుమారుడు చేసిన ఫిర్యాదు ముగియుచున్నదని వచించుచున్నాను. అనిచెప్పి కూర్చుండెను. అంతట న్యాయాధికారి యాసనమునుండి లేచి యెల్లరకును యిట్లనియెను. “మనోహరసేనుని వధించిన హంతకునియొక్క వాఙ్మూలమువలన నొక వారాంగన యొకేసారి ముగ్గురిపైనను రాగమున్నట్లు నటించుచు వారలను మోహవారాసిలో ముంచి యంధులగావించియున్నది పరిశీలింపగా నామె యతినేర్పరియనియు నీహత్యలన్నిటియందు నామెకు కొలదియో గొప్పయో సంబంధముండియుండుననియు దలంపవలసి గలుగుచున్నది. కావున గిరిధరలాలుమహాశయులు తిరుగయత్నించి యామెను గుర్తించి యీహత్యలలో నామెకుగల సంబంధమును లోకమునకు దెలియజేయవలసియున్నది. ఆంగ్లప్రభుత్వమువారు కిరిని కరెన్సీనోట్ల సృష్టినిగూర్చి జరుగుచున్నపరిశోధనకు సహాయముగనన్నును తొందరజేయుచున్నారు. కావున నేను దొరతనమువారికి “వీరికి కనీ నొకటి రెండుమాసములు గడువొసంగిన గాని కేసునంతలి దోషులందరిని బంధించుట కవకాశములే”దని వ్రాసి ప్రభుత్వమువారి యనుజ్ఞను దెప్పించుటకు యత్నించెదను” అనిపల్కెను.

*   *   *   *   *

ములున్నవి. మూడవపెట్టెను దెరచిరి. అందేవో కొన్ని పుస్తకములును కాగితములు నుండెను. గిరిధరుఁ డాకాగితముల నన్నిటిని పరిశీలించెను కాని యందాతని కుపయోగించు పత్రిమొక్కటియు లభింపకయ్యెను. నాల్గవపెట్టెను దెరచిరి. అందు విలువయైన వసనములును, రెండు వెండిగిన్నెలును యున్నవి—ఆగిన్నెలపై శాసనములను గిరిధరుఁడు పరిశీలించెను. కాని యవియును నాతనికెక్కువగా నుపకరింపలేదు. ఒకదానిపై యాగిన్నెను తయారుచేసిన కంపెనీపే రున్నది. రెండవదానిపై "భవానీసింగు" యని పేరుండెను. అందలివస్త్రములన్నియు నీవలకుదీసి చూచిరి. అడుగుభాగమున నొకటిరెండు కాగితపు పీలికలున్నవి. గిరిధరుఁ డొకపీలిక నందుకొని యొకదానిని విప్పి యిట్లు చదివికొనెను.

"నీవు దూరమున నుండుటచే నీదర్శనమగుటయే కష్టముగానున్నది. కావున మావీధికి నీబస మార్చికొనుము. అట్లొనరించినయెడల నీవెల్లపుడును నాయింటనున్నట్లే దలంచెదను. కాదందువా! నేనే కిద్రపూరున కరుదెంచెదను. తగిన యిల్లొకటి యద్దెకుమాటలాడి యుంచుము. నీసైగల మోహమును విడువజాలను. నినుబాసి నిలువజాలను......" కొన్ని యక్షరములు స్వల్పముగా నుండుటచే గిరిధరుఁ డుత్తరముయొక్క తుదిభాగమునుగూడ చదువుకొనెను. "త్వరలో నీసమీపమున నొకటిరెండు గృహములలో నీకద్దెకు గదులు లభింపగలవు.

"ఆముదుగలి సామా నుకొట్టుకై తిరుగవచ్చినదా?"

'మంచిది. వచ్చినతోడనే నాకు వర్తమానమంపుడు."

"రానియెడల నామెయునికి దెలిపి సామాను బంపు మనిన గూడ నాకెఱిగింపుడు."

ఇట్లాతడు మాటలాడుచుండగా కేశవలాలు లోనికరు దెంచెను. గిరిధరుఁడాతని నొకయాసనముపై గూర్చుండవల సినదనిజెప్పి ఫోనులో నాయునకున కిట్లనియెను. "నీ వీవిషయ మున జాగరూకత వహింపవలెను మఱచెదవుసుమా!" యని హెచ్చరించి కేశవలాలును సమీపించెను.

---

## నాల్గవ ప్రకరణము.

---

### మఱియొక హత్యయా?

గిరిధరుఁడును కేశవలాలును యిట్లు సంభాషించుకొనిరి.

"ఫోటో చాలవఱకుపయోగించినది."

"ఎట్లు?"

"ఆవీధినున్న వేశ్యలయిండ్ల కరుదెంచు విటులకీఫోటో నాజూపి యీతని నెఱుంగుదురావనని యొకరిని ప్రశ్నించితిని.

అనంతరము గిరిధరుడు కేశవలాలునొద్ద సెలవుగొని గృహోన్ముఖుండై జట్కాపై నెక్కి 10 గంటల కిల్లు చేరు కొనియెను.

ఒకనాఁడుదయము తొమ్మిది గంటలకు గిరిధరుఁడును కేశవలాలును గలసి 1978-5 గృహమున కేగి యందలి యువకునితో మాటలాడవలయునని బయలుదేర సాగుచుండిరి. వారు లోయర్ చిట్పూర్ రోడ్డునకు మరలి నాలుగుగృహముల నుదాటినపిమ్మట కొందరు గుంపుగ నిలువబడియుండిరి. కొందరుగా జనులు మూగియుండిరి. కేశవలాలు యిదిగాంచి యచ్చటనుండ రును మూగుట కేమి కారణమని యొకని నడిగెను. అతఁడు వేగము నోరెంచుక విప్పిచి ఆ గృహద్వారమునకు జేర్చి పిలిచి "ఇదే" మని ప్రకటించెను ఆతడు పరిహాసముగా "ఒకహత్య జరిగి పోయినది మనమిక్కడ నిలువబడి యుంటి" మనియెను. ఆపలు కులు చెవినిబడినంతనే గిరిధరుడు 'ఏమీ! హత్యయా!' యని బలుకుచు నాయుద్దపుశోభ నిలుచుండెను. కేశవలా లాతని తనకేమియుగాను వారినడిగిన కొందరు 'హత్యాపస్తుకరు గారు వచ్చిరి. వారికి గూర్చి తెలుపుడు." అని యుత్తరువు నిచ్చుచు నుండెను మార్గమును జేసియుండెను.

గిరిధరుడు లోపలకేగి చూచునప్పటికి రక్తప్రవాహమున మునిగియున్న యొకశవము గాన్పించినది. కనుగొన్నవారి కనులకు మిక్కిలి గోరముగ నుండెను ఆభయంకరదృశ్యము

ను కనుగొనుటకు దుస్సహముగ నుండుటయేగాక, రక్తము,
నెత్తురు మాంసములకును [illegible] యాచుట్టుపట్టునున్న బట్టలపై బడి
యాస్థలమును గూడ భయంకరమైనదిగా నొనర్చెను. గిరి
ధరుడీ చుకంతయు భీతితో యాశవమును సమీపించి పరికించి
'ఇది యొక దారుణమగు ఋషియొక్క మహాత్మ్య' యని
తలచి, శేషచలాలయుడో నయ్యా! యింక నీమూక నావల
నుండునట్లు జేయుడు. కొలదిగా నీకిపి దెప్పింపుడు. ఈశవము
ను రక్తప్రవాహములోనుండి వెదకి తీయించినగాని యాత
డెట్లు మరణించినది యు దెలియదు. శేషసేను డాతనిపలుక
లాలించి జనులందరిని వెడలిపోవలసినది యనుచు నొక్కొక్కఱు
మాత్రమే యుండి కొలదిగా సహాయము చేయవలసినదని యు
జెప్పెను. జనులందఱును మరలి పోయిరి. కడలి యొకింత [illegible]
మానసాన్న గొప్ప [illegible] [illegible] [illegible] [illegible]
ముగ్గురు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
మునెనున్న కోళ్ల [illegible] [illegible] [illegible] మాకు
వచ్చిరి.

గిరిధరుడా మనుజుల సహాయమున నాశవమును గడ
గి యొకచో బరుండబెట్టి యాతని వస్తులన్నియు రక్తమయ
ములై యుండుటచే వాటిని దీసి వేయించి యామనుజుని
కోటుజేబులలోనున్న కాగితములను [illegible] వా చీయున
వేరుగా దీసి [illegible] నొకచోట నుంచెను. తరువాత గృహమా[illegible]

గిరి—మీయొక్క మీయభిప్రాయమేమి? ఈతనిచ్చట మరణించుటకు కారణ మేమైయుండును? ఇంతకు మునుపు మీరు యెప్పుడైనా యితనిని చూచి యుండిరా? లేదా?

పురు—ఆమొగము తగులబడి యున్నప్పటికి నిశ్చయముగా వారిని జూచితిని.

గిరి—వివాహమైనదా? ఘోరమా ప్రకృతి నవలంభింపలేదా?

పుర—లేదు. వారు సరదాగాయున్న ఇరువురును చనువుగా యున్నారు. అప్పుడప్పుడు నాయొక్క సమయములందు నిరువురును కలిసియే షికారునకు బోవుచుందురు వలవారు కలవారు

గి—నాదృష్టిని మీరు గాఢముగా నెరుగుదురు. కాని మీ యిచ్చట పంచాయితీ జరిపి శవమును జవరలాలుగారి పత్రికి పంపవలసి యున్నది. ఆ-ఆ. అనుకొనుచుంటిని మీరే పే రేమి? మీ యిప్పుడున్న గృహము స్వంతమా? లేక మీరును యీయింట నద్దెకుండిరా?

పురు—నన్ను మణిభూషణు డందురు. ఆ యిల్లు మా స్వంతమే

గిరిధరుని యనుమతిపై కేశవలాలు పంచాయితీ జరిపి శవమును జవరల్ యాసుపత్రి కొకబండిపై బంపించెను. ఆశవముయొక్క యుడుపులలో లభించిన రూప్యములను,

కరునితో "నమ్మా! ఆసుపత్రికి బోయి వచ్చి భోజనమాచరించిన వెంటనే తమ గృహమునకు వచ్చెదను. అందాక మీరు వృథముగా గాంచి ఇచ్చటికి గాలి రావచ్చు" నని చెప్పి వెడలిపోయెను. గిరిధరుడు మణిభూషణుడు జెప్పిన వాక్యములనే పరామర్శించుచు సిగరెట్లు కాల్చుచు మెల్లన యొంటిగంట యగునప్పటికిల్లుసేరుకొనియెను.

---

## ఏడవ ప్రకరణము.

---

### పరిశోధన — ఇందలి చిత్రమిదియా!

నాటి సాయంకాలము సుమారు 3 గంటలకు కేశవలాలును గిరిధరుడును హత్యజరిగినగృహమున కరిగిరి. ఆయింటనుండు వస్తువులను జాగరూకతతో పరిశీలించిరి. శయనాగారమును పరిశోధించుచుండగా నొక పెట్టెయందు కొన్నియుత్తరములు గాన్పించినవి. గిరిధరుండాయుత్తరములన్నింటిని వెలికిదీసి చూచెను. వానిపై చిరునామాలన్నియును నొక్కమాదిరిగానే యుండెను. ఒక్కటొక్క

టిగా పరిశీలించెను. అనన్నయును యాచిరునామాదారు కలకత్తానుండి పంపబడినదిగావు. అందుకొన్ని యుత్తరములు కుశలప్రశ్నపూర్వకములు. మరికొన్ని శుభలేఖలు. నాలుగైదు తగవులతోనున్న ప్రేమలేఖలు—వానిని గిరిధరుడు జాగ్రత్తపరచెను. వానిగురుతును చాలనట్టి కాయంటటి నంతయు శోధించి, దాని యందెక్కడు నుపయోగకరములగు నవెవ్వియు లభించియుండలేదు.

గిరిధరుడు నా లేఖలన్నిటిని గొనివచ్చి చావడిలో కూరుచుండి తనలో జరిగికొనియెను మరల నింకొకమారు చదివి యుటనున్న రక్షకభటుని బిలిచి 'ఓయీ నీవేగి మణిభూషణు నొకసారి దోడ్కొనిరమ్ము' అని యాజ్ఞాపించెను. ఇంతలో శివలాలు కూడ వచ్చి కూరుచుండి "ఏమి మహాశయా! ఏమేమో యాలోచించుచున్నట్లున్నా'రని ప్రశ్నించెను గిరిధరుడు ఈ యుంట నిసిగి తానేనుణి యసాధ్యుగాలి వలె నున్నదే—నుపయోగించుచు నని ప్రత్యుత్తర మిచ్చెను. ఇంతలో రక్షకభటుడు మణిభూషణుని దోడ్కొని వచ్చెను గిరిధరుడాతని గూర్చుండుమనిచెప్పి యిట్లు ప్రసంగించెను. అయ్యా! యీ యుంట నినపించు యాతని నామముమీకు దెలియునా

మణి.—గంగారామ్.

గిరి—ఆ నిర్భాగ్యుపేరు?

మణి— అతఁడానను శీలాయుఁ బిలుచుచున్నాఁడు వాఁడు

గిరి— నాయనగారు భార్యాభర్తలని మీరు నిశ్చయముగా జెప్పగలరా?

మణి— వారచ్చటికరుదెంచి సుమారొక వత్సరము దాటినది. అప్పటినుండియు నాగస్త్రీ ప్రవర్తించుచున్నవారు అనుమానమునకు నవకాశము లేకుండెను

గిరి— నాగస్త్రీ కెవ్వరైన తరచుగా వచ్చుచుండెడి వారా?

మణి— చెప్పజాలను.

గిరి— భర్తయు గేహమునకు నాగస్త్రీయొక్క తండ్రియు నిరుటనుండువారా? లేక యెవ్వరైన సహాయులు మిగుల బరువుబెట్టుకొన్నారా?

మణి— ఒక్కతెగా యున్నది.

గిరి— ఈ హత్యావృత్తాంత మంతయు మీరు తొలుత నెవ్వరు చేయుచున్నాఁడు?

మణి— సుమా రేనిమిదిగంటలకు పాయిఖానాలుగా పాలనోసంగువాఁ డరుదెంచి పిలిచెను. లోపలినుండి యెట్టి వ్యాజమును వినరామిచే తలుపును గొట్టి కేకవైచెను. అప్పటికిని జవాబు రామిచే లోనికేగిచూచెను. వాఁడీ వలికకు దెంచి లోపల శవమున్నదని యెల్లరకును జెప్పెను. అంత మేమెల్లరమును గుమిగూడి లోనికేగితిమి అపుడు మేమే యొకనిని బలిమాలి

నింటనయుండెను. బ్యాంకినుండి సొమ్ము దీసికొనిన తారీఖును బరికించెను తోడనే యాతని కేమిడోచెనోగాని యటనుండి లేచి తనచైకీపుస్తకముదీసికొని తిరుగవచ్చెను. గంగారాము మరణించిన దినమునకొక పదిదినములకే ద్రవ్యముదీయ బడియుండెను. మరికొలది దినములకే యామెగృహమున మరి యొకహత్య జరిగియుండెను. నాఁడే యామెగృహమునువీడి వెడలిపోయియుండెను. అనంతరమాతఁ డిట్లు వితర్కించు కొనియెను.

"గంగారాము వధింపబడుటయు భవానిసింగు వధింప బడుటయు నీమెకు దెలిసియేయుండును. పైగానిమెకు మేమా మెకొఱకు యత్నించుచుంటిమనియు దెలిసియుండును. ఆకా రణముననే యామె బ్యాంకులోనుండి ధనముసఁతయు సంగ్ర హించుకొని వెడలిపోవనెంచెను. కాని బ్యాంకివారు ద్రవ్యమం తయు నొక్కమారుగా నీయకుండుటచే నామె యిప్పటనే యుండవలసివచ్చియుండును. అనంతరమామె యనుకొనని యట్లు రామానందచటర్జీ యామెను జూడవచ్చియుండును. ఆతనితోనేగుటకిష్టములేక నామె యాతనివధించి యింకనిచ్చట నిలుచుట లగ్గుగాదని వెడలిపోయియుండును. అయ్యదికాదేని యామెను పేరొకడు వలచి రా యామెతోసంబంధముగల్గి యుండెను. ఆతఁడే రామానందచటర్జీని వధించి లీలాకుమారి నిగూడ దోడ్కొనిపోయియుండవచ్చును. అట్లయినయెడల లీల

సహాయపడునట్లు నన్ను జాగరూకతతో నుండు" మని హెచ్చరించి వెడలిపోయెను — ఇరువురు భటులకు వీధికవాటము చెంత నిలిపి కవాటమును కేశవలాలు గిరిధరు లిరువురును సమీపించి గట్టిగా తట్టిరి. లోపలినుండి యెట్టి ప్రత్యుత్తరమును రాలేదు. మరల తట్టిరి. లోపలినుండి యెవ్వరిదో యొక కోమల కంఠధ్వని ప్రశ్నించెను. తలుపుదీయుడు కొంచెముగా మాటలాడ వలసియున్నదని గిరిధరుడు జవాబొసంగెను. ఎవ్వరితో మాట లాడవలసి యున్నదని మరల ప్రశ్నవినవచ్చెను — మీతోడనే యని గిరిధరుడే మరల ప్రత్యుత్తర మొసంగెను. తలుపుదెరువ బడదయ్యెను. గిరిధరుడు గంభీరస్వరంబున తలుపు దెరువ వలయును ... ... ... ... ... ... ...

"తలుపును దెరువకున్నయెడల నేమగును. అర్థరాత్రి మున నీకుగల పనియేమి పాపాత్మకయుమున నేరమ్ము"

'తలుపు తెరచెదవా! బలవంతముగా దెరువవలయునా?'

లోపలనున్న వ్యక్తి యేమాలోచించుకొనియెనో గాని తలుపును దెరచెను. గిరిధరుడును కేశవలాలును లోన ప్రవేశించిరి. తలుపుతెరచిన వ్యక్తి మాటుననిలచి వారల గమనించుచుండెను.

గిరిధరుడు—యూసఫ్‌ఖానుగా రేమిచేయుచున్నారు? వారితో నొకవిషయము మరిజరూరుగా మాటలాడవలసి యున్నది.

వ్యక్తి—ఎత్తడెవ్వఁడు? ఆతఁడు నాకుఁ దెలియదు మీ రేల యడుగు కుడుదు?

గిరి—ఎవ్వఁడో యెఱుఁగరా? ఎందుకు వచ్చెనో దెలి యనివాడనుగాను. త్వరితముగా నాతని బిలువుము.

వ్యక్తి—మీ రెవరు?

గిరి—మేము రక్షకభటశాఖవారము. కొన్ని స్పృశింపబడిన నోట్లు నాతఁడీదినమున బ్యాంకినుండి కిలాముణి గావించి యుండెను. ఆవిషయమై మాకొక్క తంతివచ్చి యున్నది.

వ్యక్తి—అతఁడు వచ్చిన వెంటనే వెడలిపోయెను. ఇచ్చట లేఁడు.

గిరి—ఆసంగతి నెఱుంగనివాఁడను కాను.

గిరిధరుఁడు రక్షకభటులను లోనికిఁ బిలిచెను. వారు లోనికరుదెంచినంతనే గృహాప్రక్కలో 'జాగ్రత మునగవలెను మూలవు. త్వరగా నాతని బిలువుము" యని యొకతె ఆమె వచ్చి వడి నిలువఁబడిపోయెను. గిరిధరుఁడు ఆ స్త్రీ దరికి యొకింత సేపు గమనించి పిమ్మట రక్షకభటులతో "ఈమెను బంధింపుఁడు. తరువాత గృహపరిశోధనము గడంగుదము—" అని పలుకుచుండెను. ఆమెయు నొక్కింత ధైర్యము దెచ్చుకొని "శోధించుకొనుఁడు—నేను మీకేమి కష్టము నిచ్చితిని?" యని పల్కెను. భటు లామెను సమీపించుచుండిరి. గిరిధరుఁడు కోపసమావేశుఁడై "కూర్పిశాచి! - యుంటిని

వడ్డికట్టుటకై దీసికొనిన పుస్తకమాతఁడు దీసికొనియుండెననియు, ఆతఁడా ద్రవ్యమును గూడ హరించి నన్నుఁ జేసికొని గూడ సాహసం పుఁబని దలంచితిని. ఆతఁడు పుస్తకము లేదంటివని కోపముతో నాఫీసునకు బోయెను. ఆతఁడు సాయంకాలమరుదెంచి బ్యాంకిలో జరిగినసంగతులన్నియు దెల్పెను. ఇంక నేనిచ్చట నున్నయెడల పట్టుబడిపోవుదు ననియు ఆతఁడు నాయెడ నుపేక్షతో నుండెననియు దలంచి యిచ్చటినుండి వెడలిపోవ నెంచితిని.

రాత్రి యాతఁడరుదెంచినప్పుడు నేను వెడలిపోవదలంచుకొంటినని చెప్పితిని. అతఁడు పోవలసినదనియెను. నేను నా సొమ్మునువలసినదని ప్రశ్నించితిని. ఆతఁడు సొమ్మేమియును లేదనియు, పోవయత్నించినయెడల పోలీసుల పాలుజేయుదుననియు బెదరించెను. పిమ్మటనాతఁడు నన్ను గొట్టితిని నేనతనికి సహాయము బ్యాంకిపుస్తకము దెచ్చి యుంటినిగ తేకుండగనిచ్చె బ్యాంకి పుస్తకము బాసితివాయని నీచముగా మాటలాడెను. అంత నేనాతని నేమియు ననక యూరకొంటిని. తదనంతరమే నాతనితో నిట్లంటిని. ఓ యీ! నిన్నువిడచి నేనిక యెక్కడికి పోవుదును. ఊరక యట్లుపలికిన నేమగునోయని యట్లంటిని కాని నేనెన్నఁడు చేసిన పుస్తకమును బ్యాంకికి బంపియుండలేదు. ఆపుస్తకము పోలీసువారికి దొరకఁగనే వారే యట్లరుదెంచి యుందురని తలంచి నాతని కొంత దిద్దుబాటుజేసి మంచి మాట

మగాడు ధృఢపరిచెను. అనంతర ప్రశాంతముగాను తనతోనే మెరుం గాసును వారిని పిలిచెను. కేశవలాలు "ఎక్కడనుగాని తన మానాధము కొంచెము జాగ్రతగా నున్నయెడల నామెను బట్టి కొనుటకు విశ్వప్రయత్న మాచరించవలసియుండునుగదా" యని బలికెను. గిరిధరుడుండుటకు సందేహము లేదు. ఆమె యధార్థ ముగుననే మాగ్రాహకుడు విడచిపోయియుం డును. ఇంక నామెను బట్టుకొనుటయే ముఖ్యమగును. అడుగ మరచితి శనివారమునాడు సాయంకాల మైదుగంటలకు తమరు నాగృహమున కరుదెంచియుంటిరి గదా? ఎందులకు వచ్చియుండిరో తెలిసికొనవలతిని.

"అప్పుడు మీరెక్కడనున్నారు?" అని కేశవలాలు ప్రశ్నించెను.

"మీరు మాగృహమును సమీపించుట కొక నూరు గజముల దూరమున నేను మిమ్ము జూచితి"నని గిరిధరు డనియెను.

"అపుడు మాట్లాడిరి కారేమి?"

"మాటలాడుటకు వేషాంతరగమున నుంటిని. అపుడు వీధియందు పలువురున్నారు. తరువాత మీరువచ్చిన పని దెలిసికొనవచ్చునని యూరకొంటిని."

"అది యంత ముఖ్యమైనది కాదులెండు."

"అనగా నీకేసునకు సంబంధించినది కాదా?"

“నాకేమి తోచకున్నది. గంగారాముగారొక్క నివాసము క్రిడపూరని చెప్పి, ఆతని కలిసికొని వారట యుండిన దని చెప్పియుంటిరి జ్ఞాపకమున్నదా?”

“అవును.”

“ఆనాఁడాతనిని గలసికొంటిని.”

“ఆతఁ డేమని చెప్పెను?”

“ఆతనికిని గంగారామునకును ముఖపరిచయము గలదట. గంగారాము సర్వసాధారణముగా లీలాకుమారితోఁగూడ క్రిడపూరువద్దనుండి బొటానికల్ గార్డెన్సునకు వాహ్యాళికి వచ్చుచుండువాఁడట. అందే యాతని పరిచయ మాతనికి గలిగెనట.”

“క్రిడపూరు నివాసమని గంగారా మాతనితోఁ జెప్పియుండెనా?”

“లేదు. తరచుగా వచ్చుటచే నచ్చట నుండువాఁ డనుకొనియుండెనట. అంతకన్న నాతఁ డెక్కువ తెలిసికొనియుండలేదట.”

“అక్కడనే లీలాకుమారికి భవానీసింగుతో స్నేహము లభించియుండవచ్చును.”

“నేనును నట్లే తలంచుచున్నాను.”

ఇట్లు మాటలాడుకొనిన యనంతరము మరునాడు న్యాయస్థానమున దాము వెల్లడింపవలసిన యంశములను గూర్చి చాలవఱకు మాటలాడుకొనిరి.

